క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 4న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. రామన్నపేట, పిన్నావారి వీధి, బట్టల బజార్, ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్, పాపయ్యపేట చమన్, రెడ్డి పాలెం, ఆకృతి ఎన్‌క్లేవ్, నాయుడు పెట్రోల్ పంపు, ఆర్టీఓ కార్యాలయం, గవిచర్ల ఎక్స్ రోడ్డు, సీకేఎం కళాశాల, లక్ష్మీ టౌన్‌షిప్, గ్రీన్ సిటీ, దేశాయిపేట బొడ్రాయి, దేశాయిపేట, ఫిల్టర్‌బెడ్ క్రాస్ రోడ్డు, లక్ష్మీ గార్డెన్, వినాయక వీధి, వాసవి కాలనీ, ఏకశిల కళాశాల, గొర్రెకుంట ఇండస్ట్రియల్, బూర్గుల గడ్డ, బండి కుమారస్వామి డీటీఆర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు భగీరథ మహర్షి జయంతి

కాజీపేట అర్బన్: హనుమకొండ కలెక్టరేట్‌లోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను జిల్లా బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంఘాల నాయకులు భగీరథ ఉత్సవాల్లో పాల్గొనాలని సూచించారు.

5నుంచి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వరంగల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇ అండ్ ఐసీటీ సహకారంతో ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఈనెల 5నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ తెలిపారు. ఎమెర్జింగ్ రీసెర్చ్ ట్రెండ్స్ ఇన్ ఆల్ మిషన్ లెర్నింగ్ అండ్ సెమీ కండక్టర్ టెక్నాలజీస్‌పై నిర్వహిస్తున్నట్లు వివరించారు.

తూర్పులో బీజేపీ డివిజన్ బాధ్యుల నియామకం

వరంగల్: భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సంస్థాగత నిర్మాణంలో భాగంగా వరంగల్ జిల్లా తూర్పు నియోజక వర్గంలో పార్టీ డివిజన్ బాధ్యులను నియమించినట్లు జిల్లా పార్టీ కార్యదర్శి బాకం హరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశాయిపేట పరిధిలోని 12, 13, 22, 23 డివిజన్లకు విప్ప సుధాకర్, కాశిబుగ్గ పరిధిలోని 18, 19, 20, 21వ డివిజన్లకు అపురూప రజనీష్ నేత, మట్టెవాడ పరిధిలోని 24, 25, 26, 28వ డివిజన్లకు సీతా నాగరాజు, శివనగర్ పరిధిలోని 27, 34, 35, 36వ డివిజన్లకు ఎండీ.రఫీ, కరీమాబాద్ పరిధిలోని 32, 33, 39, 40వ డివిజన్లకు బొరిగం నాగరాజు, ఖిలా వరంగల్ పరిధిలోని 37, 38, 41, 42వ డివిజన్లకు తాళ్లపెల్లి అర్జున్‌గౌడ్ నేతృత్వంలోని కార్యవర్గాలకు బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం



హన్మకొండ అర్బన్: హనుమకొండ బాలసముద్రంలోని కుడా మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభించారు. పర్యాటకులను ఆకర్షించేలా 100కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో ఈవీ.శ్రీనివాస్ రావు, చంద్రపాల్, బట్టి శ్రీనివాస్, సారంగపాణి, సత్యనారాయణ, మేనేజర్లు శ్రీకాంత్, ఫిరోజ్ పాల్గొన్నారు.

గంధోత్సవానికి తరలిరావాలి



వరంగల్: భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ తేదీ సోమవారం జరగనున్న గంధోత్సవానికి పద్మశాలి కుల బాంధవులు పెద్దఎత్తున తరలి రావాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ పిలుపునిచ్చారు. పోచమ్మమైదాన్‌లోని జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంధోత్సవ మహోత్సవానికి పద్మశాలి కులస్తులు కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నరేందర్, కుసుమ సతీష్, గోరంట్ల రాజు, బేతి అశోక్, చిప్ప వెంకటేశ్వర్లు, డీఎస్.మూర్తి, బైరి శ్యామ్, యాదగిరి, మురళీకృష్ణ, కామేశ్వర్, అశోక్, కుమారస్వామి, రమేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



ఖిలా వరంగల్ / రామన్నపేట: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత, తూర్పుకోటకు చెందిన బిల్లా శ్రీకాంత్‌ను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య శనివారం సన్మానించారు. కార్యక్రమంలో బస్వరాజు శిరీష్, శ్రీమాన్, తత్తురి లక్ష్మణ్, దామెర సర్వేశం, జన్ను రవి, గోరంటల రాజు, కరాటే ప్రభాకర్, చాగంటి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ చంద్రమౌళి, శ్రీధర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కోతుల స్వైర విహారం

- కాజీపేట జంక్షన్‌లో బీభత్సం



తినుబండారాలను చిందరవందర చేస్తున్న కోతులు

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రయాణికుల చేతిలోని సంచులు, తినుబండాలను ఎత్తుకెళ్తున్నాయి. రైల్వే స్టేషన్ ఆవరణలోని దుకాణాల్లో దూరి వస్తువులను చిందరవందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. పిల్లలు, వృద్ధులను బెదిరిస్తూ దాడులు చేస్తున్నాయి. కోతుల గుంపును చూసి ప్లాట్‌ఫాం వద్దకు వెళ్లాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. ప్లాట్ ఫాంలపై కోతులు తినిపడేసిన వ్యర్థాలను తొలగించలేక రైల్వే కాంట్రాక్ట్ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. జంక్షన్‌లో కోతుల బెడద లేకుండా రైల్వే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, షాపుల నిర్వాహకులు కోరుతున్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



విద్యుత్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మధుసూదన్ రావు

- ఇన్‌చార్జ్ డైరెక్టర్ టి.మధుసూదన్

హన్మకొండ: విద్యుత్ ప్రమాదాల పట్ల విద్యుత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని టీజీ ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జ్ ఆపరేషన్ డైరెక్టర్ టి.మధుసూదన్ అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండ విద్యుత్‌నగర్‌లోని తెలంగాణ పవర్ డిప్లొమో ఇంజనీర్స్ అసోసియేషన్ భవన్‌లో ఎన్పీడీసీఎల్ హనుమకొండ డివిజన్ స్థాయి అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ వారైనా, మరెవరైనా విద్యుత్ ప్రమాదాలకు అతీతులు కాదన్నారు. విధుల్లో విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తలు పాటించాలని, భద్రతా సూత్రాలు పాటించాలని సూచించారు. అలాగే, తమ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సదస్సులో ఎన్పీడీసీఎల్ హనుమకొండ సర్కిల్ ఎస్ఈ పి.మధుసూదన్ రావు, డీఈ టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ విజేందర్ రెడ్డి, హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి, ఏడీఈలు నార్ల సుబ్రహ్మణ్యేశ్వర్ రావు, మల్లికార్జున్, రాజు, ఏఈలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

‘సేంద్రియం’తోనే కరోనాను జయించాం



సేంద్రియ ఉత్పత్తులను పరిశీలిస్తున్న జ్యోతి

హన్మకొండ చౌరస్తా: సేంద్రియ ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తులను తీసుకోవడం వల్ల ప్రపంచాన్ని వణికించిన కరోనాను సైతం జయించామని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి గుర్తుచేశారు. వరంగల్ గ్రామ భారతి ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రకృతి ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తుల సంతను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ రసాయనాలతో పండించిన పంటల కారణంగా అనేక కొత్త వ్యాధులు దరిచేరుతున్నాయని అన్నారు. రసాయనాలతో పాటు జంక్‌ఫుడ్ వినియోగంతో నేటి యువత ఊబకాయం బారిన పడుతోందని అన్నారు. గ్రామ భారతి వరంగల్ అధ్యక్షుడు ఎక్కటి అజిత్‌రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజలకు పోషక విలువలు గల శ్రేష్టమైన ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలని సంత ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, సంస్థ కార్యదర్శి చిన్నాల అనిత, కోశాధికారి బయ్య సారయ్య, సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ గోవిందరాజుల గుట్ట భూముల సర్వే



భూములను సర్వే చేస్తున్న అధికారులు

వరంగల్ చౌరస్తా: నగరంలోని గోవిందరాజుల గుట్ట దేవస్థానానికి చెందిన అన్యాక్రాంతమైన భూముల వ్యవహారం కొలిక్కి రావడం లేదు. ఇప్పటి పలుమార్లు సర్వే చేసినా మళ్లీ మొదటికొచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ల్యాండ్ సర్వే అధికారులు శనివారం కొలతలు వేశారు. వరంగల్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు సమీపంలోని ఓ సైకిల్ స్టాండ్ స్థల వివాదంపై పలుమార్లు వివాదాలు తలెత్తాయి. కోర్టుల్లో కేసు మార్పుల కారణంగా మళ్లీ సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ రామల సునీత, డివిజన్ పరిశీలకుడు అనిల్ కుమార్, సర్వేయర్ అనిల్‌కుమార్, ఈఓలు ప్రసాద్, వెంకటరమణ, రత్నాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు రాజయ్య



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో గత నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగిగా వివిధ హోదాల్లో పనిచేసి కేయూ ఫైనాన్స్ ఆఫీసర్‌గా అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన తోట రాజయ్య.. ఉద్యోగులకు ఆదర్శప్రాయుడని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి ప్రశంసించారు. తోట రాజయ్య ఇటీవల ఉద్యోగ విరమణ పొందగా క్యాంపస్‌లోని సెనెట్ హాల్‌లో వీసీతో కలిసి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, వివిధ విభాగాల ఉద్యోగులు శనివారం రాత్రి తోట రాజయ్య, ఆయన సతీమణి నాగలక్ష్మిని సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కివీ టెన్త్ విద్యార్థులకు సన్మానం



ఖిలా వరంగల్: పదో తరగతి ఫలితాల్లో వరంగల్ కరీమాబాద్ రోడ్డులోని ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన కివీ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్‌మూర్తి తెలిపారు. ఈమేరకు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన లిఖిత (577 మార్కులు), వినూత్న (576), సుంకరి సాయిఅంజన్ (574), దొంత సంజన (572), 500 పైచిలుకు మార్కులతో ఉత్తీర్ణులైన 33 మంది విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో శనివారం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, ఉపాధ్యాయులు మురళి, శాంతకుమారి, రమేష్, ఇంతియాజ్, రాకేష్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మేయర్

వరంగల్ అర్బన్: రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని నగర మేయర్ గుండు సుధారాణి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రేటర్ పరిధిలోని దేవన్నపేటకు విచ్చేసిన మంత్రిని కలిసి నగరంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ

ఖిలా వరంగల్: వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రమణాచారి తన కుమార్తెను పరీక్ష రాయించేందుకు బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలకు బైక్‌పై తీసుకెళ్తున్నాడు. ఐనవోలు మండలం సింగారం గ్రామానికి చెందిన నాగరాజు బైక్‌పై వెళ్తుండగా ఆ ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సింగారం గ్రామానికి చెందిన నాగరాజు తీవ్ర గాయాలు కాగా, రమణాచారి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. పోలీసు సిబ్బంది యూసుఫ్, సాయికుమార్ వివరాలు సేకరించి క్షతగాత్రులను 108 వాహనంలో ఎంజీఎంకు తరలించారు.

సంక్షిప్తంగా

ఆటో డ్రైవర్లకు యూనిఫాంల అందజేత

హన్మకొండ చౌరస్తా: బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఆటోడ్రైవర్లకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం యూనిఫాంలను అందజేశారు. వివిధ ఆటో యూనియన్లకు చెందిన బాధ్యులు దేవేందర్, రఘు, అంకూష్ అలీ, కుమార్, ఘోస్, ఆనంద్ పాల్గొన్నారు.

యూనివర్సిటీ విద్యావిధానాలతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం



నయింనగర్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పలు విద్యా విధానాలతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం కలుగుతోందని విద్యార్థి ఉద్యమకారుడు ఎం.ఆదిత్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిత్య మాట్లాడుతూ హాజరుశాతం, సెమిస్టర్ గ్రేడ్ ఆధారంగా ఆటోమేటిక్ డిటెన్షన్ విధానం రద్దు చేయాలని కోరారు. హాజరుశాతం లేకపోవడం లేదా గ్రేడ్ తక్కువ వచ్చిందని విద్యార్థిని తరగతిలో నిలిపివేయడం అన్యాయమైన చర్య అని అన్నారు. ఇంటర్నల్ మార్కుల నిష్పత్తిని 60గా, ఎక్స్‌టర్నల్ మార్కులను 40గా మార్చాలన్నారు. సమావేశంలో వంశీరెడ్డి, కౌశిక్, సాయి, ధనుష్‌రెడ్డి, సాయికృష్ణ, భరత్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి కల్యాణం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడి కల్యాణ వేడుకలను పండితులు నిర్వహించారు. వసంతోత్సవంలో భాగంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో దేవతామూర్తులకు అర్చకులు, పండితులు శనివారం కల్యాణం జరిపించారు. అలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ వధూవరుల పక్షాన నిలిచి కనులపండువగా నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. అనంతరం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రమ దంపతులతో పాటు గంగుల రాజిరెడ్డి, వెంకటేశ్వర్లు శర్మ, మణిదీప్, రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనను పకడ్బందీగా చేపట్టాలి

హన్మకొండ: జనగణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నేషనల్ జాయింట్ కో ఆర్డినేటర్, ఓబీసీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జ్ ఉల్లెంగల యాదగిరి కోరారు. గ్రామం యూనిట్‌గా తీసుకుని కులగణన చేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులాలు, వయస్సుల వారీగా జనగణనలో కులగణన చేయడంతో ప్రతీ పౌరునికి అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. కాలయాపన చేయకుండా మూడు నెలల్లో దేశవ్యాప్తంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.

సినీహీరో విజయ్‌పై ఫిర్యాదు

హన్మకొండ: సినీ హీరో విజయ్ దేవరకొండపై సుబేదారి పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డికి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు మాలోతు నాను నాయక్ శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాను నాయక్ మాట్లాడుతూ గత ఏప్రిల్ 26న రెట్రో సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమంలో గిరిజనులను పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోలుస్తూ 500 ఏళ్ల క్రితం బుద్ధి లేకుండా ట్రైబల్స్ ఎలా కొట్టుకున్నారో ఆ విధంగా ప్రవర్తిస్తున్నారని విజయ్ దేవరకొండ అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచిన విజయ్.. గిరిజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చలివేంద్రం ప్రారంభం

వరంగల్ చౌరస్తా: వరంగల్ వ్యాపార, వాణిజ్య కేంద్రమైన పిన్నావారి వీధిలో వ్యాపారులు, గుమస్తాలు, వినియోగదారులు, బాటసారుల వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ గందె కల్పన శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో గందె నవీన్, తలాంక్ భువన్, కొత్తపెల్లి రాజేష్, కళ్యాణ్, అనిల్, తంగలపల్లి శ్రీనివాస్, ఇంద్ర విహారి, అఖిల్, రాము, శివ పాల్గొన్నారు.

కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో..

ఖిలా వరంగల్: కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత రవీందర్ ఆధ్వర్యంలో వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారి నాగమయ్య కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నంతో కలిసి ఏసీపీ నందిరాంనాయక్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మ, వాసుదేవ్, సత్యనారాయణ, కృష్ణ, రమేష్, అనిల్‌కుమార్, సుభాష్‌రావు, విజయ్, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మి, రాజేశ్వరి, బాలాజీ జోషి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని మరింత బలోపేతం చేయాలి

హసన్‌పర్తి: బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు మారం తిరుపతి పిలుపునిచ్చారు. సంఘటన్ సంరచనా పర్వ్‌లో భాగంగా హసన్‌పర్తి మండల పదాధికారులను శనివారం నియమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ హర్ ఘర్ బీజేపీ నినాదంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు.

రైల్వే బుకింగ్ సూపర్‌వైజర్‌కు సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే బుకింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్‌గా రామగుండానికి బదిలీపై వెళ్తున్న జి.శ్రీమన్నారాయణను రైల్వే కమర్షియల్ సిబ్బంది శనివారం సన్మానించారు. కార్యక్రమంలో కాజీపేట రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సజ్జన్‌లాల్, కాజీపేట రైల్వే సీబీఎస్ఆర్ ఎ.రాము, షిఫ్ట్ సూపర్‌వైజర్ ఫక్రుద్దీన్, కమర్షియల్ సిబ్బంది జయసింహ, తదితరులు పాల్గొన్నారు.

పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రారంభించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రారంభించాలని యూనివర్సిటీలోని రాజనీతి శాస్త్ర పరిశోధక విద్యార్థులు శనివారం ఆ విభాగం అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పరిశోధకులు డాక్టర్ మోహన్ రెడ్డి, తాళ్లపెల్లి నరేష్, నర్సింహారావు, మాదాసి రమేష్, కె.ప్రసాద్, కళ్లెపెల్లి ప్రశాంత్, జి.సురేష్, అంకిళ్ల శంకర్, కవిత, అరుణ, రుబీనా పాల్గొన్నారు.

చోరీ అనుమానితుల ఫొటోలు విడుదల



మామునూరు: ఇటీవల మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చోరీకి పాల్పడిన వారిలో ఇద్దరు అనుమానిత వ్యక్తుల ఫొటోలను పోలీసులు శనివారం రాత్రి విడుదల చేశారు. వారిలో ఒకరి కుడి చేతిపై టాటూ ఉన్నట్లు గుర్తించారు. ఆ వ్యక్తులు కనిపిస్తే 87126 85239, 87126 85253 నంబర్లకు సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ రమేష్ కోరారు.

పార్టీ కోసం కష్టపడిన వారికే గుర్తింపు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ సమావేశం శనివారం జరిగింది. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా పరిశీలకులు కే.వినయ్‌రెడ్డి, మక్సూద్ అహ్మద్, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పార్టీ సంస్థాగత కమిటీలను ఏర్పాటు చేసే కార్యక్రమం ప్రారంభమైందని, ముందుగా జిల్లా, నియోజకవర్గ స్థాయి సమావేశాలు పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శ్రీనివాసరావు, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహ్మద్ రియాజ్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, జక్కుల రవీందర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి



మాట్లాడుతున్న కావ్య, పక్కన ఎమ్మెల్యే నాగరాజు

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హసన్‌పర్తి: కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య సూచించారు. సోషల్ మీడియా వేదికగా ధీటైన సమాధానం చెప్పాలని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని నగరంలోని సీఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి – సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా పీసీసీ పరిశీలకులు అమీర్ అలీఖాన్, రవిచంద్ర, పీసీసీ పరిశీలకులు కోటంరెడ్డి వినయ్‌రెడ్డి, మక్సూద్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి సువర్ణ, పీసీసీ సభ్యులు వరదా రాజేశ్వర్‌రావు, నమిండ్ల శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

న్యూశాయంపేట: ప్రజా పోరాటాలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని కొట్టెపాక రవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఈ నెల 26, 27వ తేదీల్లో హసన్‌పర్తిలో జరుగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి కోరారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, సదాలక్ష్మి, టి.భిక్షపతి, ఎల్లేశ్, లింగారెడ్డి, లక్ష్మణ్, రాములు, సంతోష్, రాజు, శంకర్, రాజమౌళి, సదానందం, వెంకట్రాజం, సారంగపాణి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

హసన్‌పర్తి: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, గృహలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500, కొత్త రేషన్ కార్డులతో పాటు జీరో కరెంట్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరారు. తొలుత, కశ్మీర్‌లో జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు పుల్లా అశోక్, గుమ్మడి రాములు, మంద సుచేందర్, వేలు సుమన్, రజిత, పద్మ, మౌనిక పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య రక్షణకు యువత పోరాడాలి



జెండాను ఆవిష్కరిస్తున్న వలీఉల్లాఖాద్రీ

ఖిలా వరంగల్: మతోన్మాదులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య రక్షణ కోసం యువత పోరాడాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీఉల్లాఖాద్రీ పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జెండాను ఆయన శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించాలని పోరాటాలు చేసి ఓటు హక్కును సాధించిన ఘనత ఏఐవైఎఫ్‌కే దక్కిందని వలీఉల్లాఖాద్రీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, హసీనా, విజయ్, కిరణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

వరంగల్: ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. సమ్మె విజయవంతానికి సహకారం అందించాలంటూ ములుగురోడ్డులోని సామిల్ అండ్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి కాసర్ల గోవర్ధన్‌కు సమ్మె నోటీసును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామిల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దామెర కృష్ణ, తురాసి రాజు, ముకుందం, బక్కయ్య, మధు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భద్రాచలంలో పూజలు



హన్మకొండ: భద్రాచలంలో సీతారామచంద్ర స్వామిని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, రేవతి దంపతులు, నాయకులు దర్శించుకున్నారు. ఈమేరకు దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు బుద్దె వెంకన్న, మహేందర్ రెడ్డి, పోలపల్లి రామ్మూర్తి, అభిలాష్, రుద్రరాపు రాజు, సాయి భరత్, తదితరులు ఉన్నారు.